ప్రజాశక్తి

బుధవారం 1 జనవరి 2025

8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కొత్త ఆశలు !



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

నూతన సంవత్సర వేడుకలను ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం రాత్రి 12 గంటలు దాటగానే 2024 సంవత్సరానికి బై బై చెబుతూ 2025 నూతన సంవత్సరానికి వెల్‌కం చెప్పారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. కేక్‌లు కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. యువత రోడ్లపైకి వచ్చి హ్యాపి హ్యాపి న్యూ ఇయర్ అంటూ బందరు వీధుల్లో బైక్‌లపై ర్యాలీ చేశారు. టపాసులు పేల్చారు. 2024లో కృష్ణాజిల్లాలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. కూటమి పార్టీలు జిల్లాలోని బందరు పార్లమెంట్‌తో పాటు ఏడు అసెంబ్లీలను కైవసం చేసుకున్నాయి. పాలకులు కొత్త సంవత్సరంలో తమ కొత్త ఆశలు, ఆకాంక్షలు నెరవేరతారని ప్రజలు ఆశిస్తున్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి దోహదపడే బందరు పోర్టు, సముద్ర ఉత్పత్తుల పెంపుకు ఉపయోగపడే ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలను పూర్తి చేయడానికి పాలకులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. పోర్టుకు అనుబంధంగా పారిశ్రామికవాడలు ఏర్పాటు చేయాలి. 1230 ఎకరాల మల్లవల్లి మెగా పారిశ్రామిక పార్కులో ఇటీవల 330 యూనిట్ల (మిగతా 2లో)

ముందస్తు చర్యలతో సత్ఫలితాలు : ఎస్‌పి



3లో

ప్రజలకు మరింత మెరుగైన సేవలు

కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ



మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె బాలాజీ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మీకోసం హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2024వ సంవత్సరంలో కృష్ణాజిల్లా సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు గడువులోగా రెవెన్యూ సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రెవెన్యూ సదస్సుల్లో 1155 అర్జీలు వచ్చాయని, వీటిలో 606 పరిష్కరించామని తెలిపారు. కృష్ణాజిల్లాలో గతేడాది కంటే రెట్టింపు ధాన్యాన్ని సేకరించామని, ఇప్పటివరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని చెప్పారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోగా డబ్బులు జమ అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ధాన్యం సేకరణలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్, గన్నవరం విమానాశ్రయం, మల్లవల్లి పారిశ్రామికవాడ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెలా మూడో శుక్రవారం ఎంప్లాయి గ్రీవెన్స్ డే నిర్వహిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. విధి (మిగతా 2లో)



మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

యువకెరటాలను విజయవంతం చేద్దాం : కొల్లు

వార్త 5లో

పేర్ని నానికి షాక్

- బియ్యం మాయం కేసులో నిందితునిగా నమోదు
- హై కోర్టులో స్వల్ప ఊరట
- నలుగురు నిందితులకు 12 రోజులు రిమాండ్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) సతీమణి జయసుధకు చెందిన గోదాములో పౌరసరఫరాల సంస్థ బియ్యం మాయం కేసులో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాజాగా ఈ కేసులో నాని పేరును పోలీసులు రిమాండ్ రిపోర్టులో చేర్చారు. పేర్ని నానిని అదుపులోకి తీసుకునేందుకు సోమవారం రాత్రి భారీ సంఖ్యలో పోలీసులు ఆయన ఇంటికి వెళ్లారు. విషయం ముందే తెలిసిన నాని ఇంటి వద్ద లేకుండా తప్పించుకున్నారు. నానిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అయితే దీనిపై నాని హై కోర్టులో ముందస్తు బెయిల్‌కు లంచ్‌మోషన్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై విచారణను జనవరి ఆరో తేదీ సోమవారానికి కోర్టు వాయిదా వేసింది. అప్పటి వరకు నానిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఈ కేసులో జయసుధకు బందరులోని తొమ్మిదవ జిల్లా అదనపు జడ్జి కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసింది. తొలుత గోదాములో 3,708 బస్తాలు బియ్యం మాయమైందని అధికారులు గుర్తించారు. తుది నివేదికలో మరో 7,577 బస్తాలుగా పేర్కొన్నారు. 185 టన్నులకు గోదాము యజమాని జయసుధ రూ. 1.70 కోట్లు డీడీ చెల్లించారు. మిగిలిన 3,869 బస్తాలుకు మరో రూ. 1.67 కోట్లు బుధవారం చెల్లించాల్సి ఉంది.

నలుగురు నిందితులకు 12 రోజులు రిమాండ్

2024 డిసెంబర్ 10వ తేదీన బియ్యం మాయం ఘటనపై పౌరసరఫరాల సంస్థ టెక్నికల్ మేనేజర్ కోటిరెడ్డి బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణలో ఫిర్యాదుదారుడు పాత్ర ఉందని పోలీసులు ఈ కేసులో కోటిరెడ్డిని చేర్చారు. ఈ ఘటనలో ఇన్వెస్టర్ గోదాము మేనేజర్ మానసతేజ, పెడన మండలం నందిగామకు చెందిన రైస్ మిల్లర్ బొర్రా అంజనేయులు, బియ్యం తరలించిన లారీ డ్రైవర్ బోట్ల మంగారావులను సోమవారం రాత్రి న్యాయమూర్తి ఎదుట (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు మరింత మెరుగైన సేవలు

నిర్వహణలో మరణించిన ఉద్యోగుల వారసులు 39 మందికి కారుణ్య నియామకాలు చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతినెలా ఉద్యోగులకు యోగ క్లాసులు, ఆయుర్వేద పరీక్షలు నిర్వహించినట్ల చెప్పారు. జీరో రీపోల్, జీరో వయోలెన్స్‌తో 2024లో సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్‌వో కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

పేర్ని నానికి షాక్

ప్రవేశపెట్టారు. ఈ నలుగురికి 12 రోజులు రిమాండ్ విధించారు. నిందితులను పోలీసులు బందరు సబ్ జైలుకు తరలించారు.

రైస్ మిల్లర్లకు బియ్యం తరలింపు!

ఈ గోదాములో బియ్యం రైస్ మిల్లుకు తరలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా విచారణలో గుర్తించినట్లు తెలుస్తోంది. రైస్ మిల్లర్ ఆంజనేయులు ఖాతా నుంచి గోదాము మేనేజర్ మానసతేజ ఖాతాకు రూ. 22.30 లక్షలు బదిలీ అయినట్లు గుర్తించారు. మిల్లర్‌పైన, బియ్యం తరలించిన లారీ డ్రయివర్‌పైన కేసులు నమోదు చేశారు. నిందితుల మధ్య జరిగిన మరిన్ని ఆర్థిక లావాదేవీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

కొత్త ఆశలు !

ఏర్పాటుకు ప్లాట్లు కేటాయించారు. ఈ పార్కులోని అశోక్‌లైలాండ్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్‌ను రన్నింగ్‌లోకి తీసుకు వస్తామని, ప్రతి నియోజకవర్గంలోనూ 200 ఎకరాలు పారిశ్రామిక పార్కులు, నాగాయలంక మండలం గుల్లలమోదలలో మిస్సైల్ టెస్టింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తామని, బందరు- రేపల్లే- బాపట్ల రైల్వే లైన్ పనులు ప్రారంభమవుతాయని పాలకులు ప్రకటనలు చేశారు. పారిశ్రామిక, రైల్వే విస్తరణ ప్రాజెక్టుల పురోగతితో తమకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని యువత ఆశిస్తోంది. వ్యవసాయ ప్రధానమైన జిల్లాలో పంటల సాగు రైతులకు కష్టాలను మిగుల్చుతోంది. పంటలకు కనీస మద్దతు ధరలు అందకపోవడం, ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు నష్టాలను మూటగట్టుకోవాల్సి వస్తోంది. 2024 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కృష్ణా, బుడమేరుకు వచ్చిన వరదలకు వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. డ్రయినేజీ, కాలువలు అస్తవ్యస్తంగా తయారవ్వడంతో కొద్ది పాటి వర్షాలకు పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయి. డెల్టా ఆధునీకరణ పనులు చేపట్టి పంట పొలాల ముంపు సమస్యను తొలగించాల్సి ఉంది. 2024లో రైతులకు అందాల్సిన పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం నిలిపివేసింది. ఈ ఏడాది పెట్టుబడి సాయాన్ని అందిస్తుందని ఎదురు చూస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, స్కీం వర్కర్లు తమ వేతన సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆశిస్తున్నారు.

సైన్స్ ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-విజయవాడ: నూతన ఆవిష్కరణలు దేశ ప్రగతికి సోపానాలని, విద్యార్థుల వైజ్ఞానిక ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ఫెయిర్ మంచి వేదిక అని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లో దక్షిణ భారత ఎన్‌టిఆర్ జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్-2025 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ 4న అజిత్‌సింగ్ నగర్‌లోని ఎంకే బేగ్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ప్రారంభమవుతుందన్నారు. త్రి మండలం నుంచి ఆరు ప్రాజెక్టులు పోటీల్లో పాల్గొంటాయన్నారు. టీచర్ ఎగ్జిబిట్, వ్యక్తిగత, గ్రూప్ కేటగిరీల్లో దాదాపు 120 ప్రాజెక్టుల ప్రదర్శన ఉంటుందని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కొత్త ఆవిష్కరణలతో ప్రాజెక్టులను ఎంపిక చేసుకొని జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యేలా కృషి చేయాలన్నారు. నూతన ఆవిష్కరణలు ప్రజలు అవసరాలను తీర్చడంతో పాటు దేశాభివద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. బెంగళూరులోని విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నలాజికల్ మ్యూజియం (వీఐటీఎం) సహకారంతో సమగ్రశిక్ష ఎస్‌పీడీ, ఎస్‌ఈఆర్‌టీ మార్గదర్శకాల మేరకు వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యూవీ సుబ్బారావు, జిల్లా సైన్స్ అధికారి డా. మైనం హుస్సేన్ పాల్గొన్నారు.

కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

2025 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభవేళ జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆకాంక్షించారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలు మరింతగా ఆర్థికంగా బలపడేందుకు, ఆరోగ్యకర జీవితానికి ఈ కొత్త ఏడాది పునాది కావాలన్నారు.



చోరీ కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ: చోరీ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ. నాలుగు లక్షల విలువైన 60 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవినేని గాంధీపురం సమీపంలో ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్దబ నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. విజయవాడ వాంబే కాలనీకి చెందిన విన్నకోట శాలిని, గుంటూరు జిల్లా రుద్రవరం గ్రామానికి చెందిన యార్లగడ్డ హరిబాబు , పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరు గ్రామానికి చెందిన బెడేల్లి రాజేష్ అరెస్టయిన వారిలో ఉన్నారు. కేసును అతి తక్కువ సమయంలో చేధించడంలో కీలకంగా వ్యవహరించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బందిని నగర్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

ఉద్యోగుల సంక్షేమానికి ఈశ్వర్ కృషి అభినందనీయం



ప్రజాశక్తి-విజయవాడ: తన విధులతో పాటు సహోద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం అభినందనీయమని నగర కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర అన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, అమరావతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దొప్పలపూడి ఈశ్వర్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు ఈశ్వర్‌ను పూలమలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఎపిజెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిబద్ధత కలిగిన ఉద్యోగ నాయకుడు ఈశ్వర్ అని, ఆయన సహకారం ఎపిజెఎసి అమరావతి మరువలేనిదన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈశ్వర్ అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ విజయవాడ యూనిట్ అధ్యక్షులు తిమ్మసర్తి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సలీం అహ్మద్, డాక్టర్ డి.చంద్రశేఖర్, అడిషనల్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్, పలిశెట్టి దామోదరరావు, ఫణి పేర్రాజు, అక్కరబోయిన అప్పలరాజు, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చైన్ స్నాచర్ అరెస్ట్

ప్రజాశక్తి-విజయవాడ: తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన బర్మావత్తు నాగరాజు డీజే నిర్వహిస్తుంటాడు. సులభంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలో గొలుసులను బైక్‌పై వచ్చి దొంగిలించడం మొదలుపెట్టాడు. జగ్గయ్యపేట పరిధిలో మూడు నేరాలు, నందిగామ పరిధిలో రెండు నేరాలు, తెలంగాణ రాష్ట్రంలో రెండు, తెనాలిలో ఒక నేరం చేశాడు. మంగళవారం ఉదయం జగ్గయ్యపేట సిఐ పి వెంకటేశ్వర్లు, వత్సవాయి ఎస్ఐ వారి సిబ్బందితో భీమవరం క్రాస్ రోడ్డు సమీపంలో వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు నిందితుడిని అదుపులో తీసుకొని విచారించారు. అతని వద్ద నుండి సుమారు 12 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు.

విఎంసి వైద్యశాలల్లో వసతులు పెంచండి : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థ వైద్యశాలలో మరిన్ని వసతులను పెంచాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ముత్యాలంపాడు, జింఖాన, హనుమాన్‌పేటలో ఉన్న విజయవాడ నగరపాలక సంస్థ వైద్యశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేవలం పర్యటించిన ప్రదేశాలలోనే కాకుండా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల వైద్యశాలలలో ఎటువంటి మరమ్మతులు ఉన్నా వెంటనే చేయించాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కోల్డ్ స్టోరేజ్‌లకు ఫైర్ సేఫ్టీ మెషర్స్ ఉండాలి

మ్యాంగో మార్కెట్లో ఉన్న షాపులన్నిటికీ ట్రేడ్ లైసెన్సులు ఉండాలని కోల్డ్ స్టోరేజీలకు ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఉండాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం కేదారేశ్వరపేట ప్రాంతంలోని మాంగో మార్కెట్ అధికారులతో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒక నెల గడువు ఇచ్చి ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ కచ్చితంగా తీసుకోవాలని షాప్ యజమానులను ఆదేశించారు. మార్కెట్‌ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

టిడిఆర్ బాండ్లపై సమగ్ర పరిశీలన

కమిషనర్ ఛాంబర్‌లో మంగళవారం ఉదయం టిడిఆర్ బాండ్స్ స్క్రుటినీ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పునమిఘాట్ వద్ద గల ప్రాంతం, ఆంధ్రప్రభ కాలనీ రోడ్డు విస్తరణ, డోర్నకల్ రోడ్డు విస్తరణ, కార్ల మార్క్స్ రోడ్ విస్తరణ, ఎన్టీఆర్ సర్కిల్ నుండి యనమలకుదురు డొంక రోడ్డు విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో టిడిఆర్ బాండ్స్ కోసం అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా చేసుకున్న 14 దరఖాస్తుల గురించి సభ్యులు చర్చించారు.

ఎస్‌సి కులగణనపై 7వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరణ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కే.బాలాజీ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియనుండటంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్‌ఓపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణనపై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు.



విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి. (మొవ్వ) : ఎన్నికల హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫ్లమైందని సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణరావు ఆరోపించారు. పెంచిన విద్యుత్ తగ్గించాలని, సర్దుబాటు చార్జీలు ప్రభుత్వమే భరించాలని, స్మార్ట్ మీటర్లు వెనక్కు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల కేంద్రమైన మొవ్వ లో మొవ్వ శాఖా ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే, విద్యుత్ చార్జీలు పెంచబోమని వాగ్దానం చేసి,ఆ వాగ్దానాన్ని వమ్ము చేశారని విమర్శించారు. శాఖా కార్యదర్శి కాకి రాజశేఖర్. శాఖ సభ్యులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** విద్యుత్ చార్జీలు తగ్గించ్చాలని కోరుతూ కుందేరు గ్రామంలో కరపత్రాలను సిపిఎంకంకిపాడు మండల కార్యదర్శి తాడంకి.నరేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుందేరు శాఖ కార్యదర్శి మరీదు శ్రీనివాసరావు గ్రామస్తులు పాల్గొన్నారు

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలం స్థాయి స్కూల్ యాజమాన్యం కమిటీ, ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని అంగలూరు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు హాజరు శాతం తగినంత ఉండాలని, పాఠశాలకు విద్యార్థులు గైర్హాజరు కాకుండా విద్యా కమిటీ తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని ఎంఈఓ-1 జి జగన్ మోహన్ రావు, ఎంఈఓ-2 జి గోపాలరావు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, విద్య కమిటీ చైర్మన్లు, ఆర్పీలు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** మండల పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి చైర్మన్ లకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలల అభివద్ధిలో ఎస్ఎంసి చైర్మన్లు ఉపాధ్యాయుల విధులు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన తనిఖీలు, డాక్టర్ సర్వేపల్లి రాధా కష్ణ విద్యా కానుకలు, మనబడి మన భవిష్యత్తు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలాగా చూడడం తదితర అంశాల మీద వీరికి రిసోర్స్ రిసోర్స్ పర్సన్స్ ఆర్ రవి కిరణ్ టి శ్రీనివాస్ వి రమేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 ఏ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలతో సత్ఫలితాలు

- కృష్ణాజిల్లా వార్షిక నేర సమీక్షా సమావేశంలో ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లాలో గత ఏడాదితో పోల్చితే కేసుల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ సైబర్ నేరాలు కొంత మేర పెరిగాయని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు స్పష్టం చేశారు జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా వార్షిక నేర సమీక్ష సమావేశం వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2023 వ సంవత్సరంలో మొత్తం 9813 కేసులు నమోదు కాగా, 2024వ సంవత్సరంలో పోలీసు వారు చేపట్టిన ముందస్తు చర్యలలతో 9719 కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కేసు నమోదు తగ్గిందని అన్నారు. మహిళల పట్ల జరిగిన నేరాలలో 2023 వ సంవత్సరంలో 1097 కేసులు నమోదు కాగా 2024వ సంవత్సరంలో 980 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ యాక్ట్ కేసులకు సంబందించి 2023 వ సంవత్సరంలో 71 కేసులు నమోదు కాగా 2024 వ సంవత్సరంలో 73 కేసులు నమోదయ్యా యన్నారు. సైబర్ క్రైమ్స్ 2023 వ సంవత్సరంలో 73 కేసులు నమోదు కాగా, 2024 వ సంవత్సరంలో 100 కేసులు నమోదయ్యాయి. వీటిలో ఎక్కువ మంది చదువుకున్న యువత ఉండటం బాధాకరం అన్నారు. అలాగే మాదక ద్రవ్యాల కేసులకు సంబందించి 2024 సంవత్సరం 25 కేసులకు గాను 124 మందిని అదుపులోనికి తీసుకొని 426.19 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీలు వి.వి.నాయుడు, సత్యనారాయణ లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధరరావు

అర్హులందరికీ పింఛన్లు : మంత్రి కొల్లు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఆయన మచిలీపట్నం నగరం 31వ డివిజన్ శారదానగర్ లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. వీరవల్లి బసవ నాగేంద్రమ్మ, అనిశెట్టి శేషగిరిరావు, గంజల శశిరేఖకు వద్ధాప్య పింఛన్లు, అదేవిధంగా డయాలసిస్ పేషెంట్ గంగపుత్రుని వినయ్ కుమార్ కు నూతనంగా మంజూరైన రూ.10వేలు పింఛను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనంతగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం పెద్ద మొత్తంలో పింఛన్లను అందిస్తోందని, రాష్ట్రంలో 64 లక్షల మంది పింఛనుదారులకు సంవత్సరానికి సరాసరి రూ.33 వేల కోట్లకు పైగా ఇందుకోసం వెచ్చిస్తోందని మంత్రి తెలిపారు. 31వ డివిజన్ పార్టీ ఇన్చార్జి అనల నాగులు, 30వ డివిజన్ ఇంచార్జ్ పిప్పల్ల వెంకన్న, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక 11వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన స్పౌజ్ పెన్షన్లను పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్ళి అందజేశారు. మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు సయ్యద్ జబీన్, షేక్ మౌలాలి పాల్గొన్నారు.



పింఛన్లు అందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

వికలాంగులకు ఉపకరణాలు అందజేత



ప్రజాశక్తి-గన్నవరం : గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని, తానుండగా గన్నవరంలో అక్రమ మైనింగ్ జరగనీయబోనని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. మంగళవారం గన్నవరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గోడౌన్ ప్రాంగణంలో విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయో వద్ధుల సంక్షేమ శాఖ కష్ణ జిల్లా ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గంలోని 154 మంది విభిన్న ప్రతిభావంతులకు హిందుస్థాన్ ఏరోనాటికల్ సంస్థ సహకారంతో సుమారు 27,14,840 రూపాయల విలువ చేసే ఉపకరణాలు అందచేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే మల్లవల్లి పారిశ్రామికవాడ అభివద్ధి కి శ్రీకారం చుట్టానని ఇందులో భాగంగా పలు పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం చిట్టూర్పు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మంగళవారం వైసీపీ పార్టీలో చేరారు. ఆ గ్రామపంచాయతీ పరిధిలోని టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మల్లంపల్లి హేమాద్రి, రజాక్ ఆయన అనుచరులు మంగళవారం ఉదయం అవనిగడ్డలోని వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సమక్షంలో ఘంటసాల మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావు నేతత్వంలో వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రమేష్ బాబు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, బూసి సుబ్రహ్మణ్యం, వక్కలగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

దొంగ నోట్ల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బందరు కేంద్రంగా రద్దీ ప్రాంతాల్లో దొంగ నోట్లు మారుస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు బందర్ డిఎస్పి అబ్దుల్ సుభాని తెలిపారు. మంగళవారం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో దొంగ నోట్లు మార్పిడి కేసులో అదుపులోకి తీసుకున్న నిందితులను, నిందితులు ఉపయోగించిన ముద్రణ పరికరాలను మీడియా ముందు ఉంచారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ బందరు ఎస్ డి ఆర్ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద దొంగనోట్ల మార్పిడి కేసులో తొలుత కన్నెగంటి కష్ణ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపామన్నారు. కేసు దర్యాప్తు లో మరో ముగ్గురిని అరెస్ట్ చేశామని చెప్పారు. రద్దీగా వున్న ప్రదేశాలు లక్ష్యంగా చేసుకుని ఈ దొంగనోట్ల మార్పిడి చేస్తున్నట్లు గుర్తించాం అని, దొంగనోట్ల తయారీకి ఉపయోగించే మిషనరిని , రూ 500 , 200 దొంగనోట్ల ను వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇంకా మరికొందరి ప్రమేయం ఈ కేసులో వున్నట్లు దర్యాప్తు లో తెలిసిందని, వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఈ ముఠా నెల రోజులుగా దొంగనోట్ల ను మార్చుతోందని, రోజుకు 30 వేలు మార్పిడి చేస్తున్నట్లు తెలిసిందన్నారు. సిఐ అబ్దుల్ నబి ఉన్నారు.

బార్, రెస్టారెంట్లు తనిఖీ

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలోని కొన్ని బార్ అండ్ రెస్టారెంట్లు ఇష్టానుసారంగా సమయ పాలన లేకుండ అమ్మకాలు నిర్వహిస్తునట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ సిఐ వెంకటరమణ తన సిబ్బందితో మంగళవారం పట్టణంలోని బార్‌లు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా 24 గంటలు యదేచ్ఛగా మద్యం విక్రయాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకల ముసుగులో మద్యం విక్రయాలు చేసే బార్లు, వైన్ షాపులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మత్స్యకారులకు బోటు లైసెన్స్ పత్రాలు అందజేత

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం కలెక్టరేట్ లోని తమ చాంబర్ నందు 17 మంది మత్స్యకార బోటు యజమానులకు మత్స్యశాఖ ద్వారా రిజిస్ట్రేషన్, లైసెన్స్ పత్రాలు అందజేశారు. గత సెప్టెంబర్ మాసంలో విజయవాడలో వరద ముంపు బాధితులను రక్షించేందుకు అత్యవసరంగా బోట్లు అవసరం కాగా, జిల్లా కలెక్టర్ వెంటనే మంగినపూడి బీచ్ ఉప్పాడ పాకలు ప్రాంతం వెళ్లి మత్స్యకారులతో మాట్లాడి వారి బోట్లను లారీలలో విజయవాడ ఆఘమేఘాల మీద రవాణా చేసి వరద బాధితులను రక్షించేందుకు తోడ్పడిన విషయం విధితమే. ఈ సందర్భంగా బోటు యజమానులు తమ బోట్లకు రిజిస్ట్రేషన్, లైసెన్సు ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు.జిల్లా కలెక్టర్ స్పందించి మంగళవారం బోటు యజమానులకు రిజిస్ట్రేషన్, లైసెన్స్ పత్రాలు ఉచితంగా అందజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఇంచార్జ్ నాగబాబు, జిల్లా మత్స్యకారుల సహకార సంఘాల అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాగ వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు

సెయింట్ జాన్స్, కొమ్మారెడ్డిలలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-బంటిమిల్లి : సెయింట్ జాన్స్ హై స్కూల్ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థుల 2025 పొజిషన్లో నిలబడి కొత్త సంవత్సరానికి వెల్కమ్ తెలియజేశారు. విద్యార్థులు ప్రతిభ చూసి సెయింట్ జాన్స్ స్కూల్ డైరెక్టర్ సాబు, ఝాన్సీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు

అలాగే నూతన సంవత్సరం సందర్భంగా కొమ్మారెడ్డి హాస్కూల్‌లో వైట్ డేను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కిషోర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

తెలుగు మహాసభల విజయవంతంపై హర్షం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆరవ ప్రపంచ తెలుగు రచయితలు మహాసభలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ మహాసభల నిర్వహకులు డాక్టర్ జీవీ పూర్ణచంద్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం కేబీఎన్ కాలేజీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో దేశ విదేశాల నుంచి దాదాపు 1600 మంది రచయితలు పాల్గొన్నారనీ చెప్పారు. ఈ మహాసభలకు ఎంతోమంది వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు విచ్చేసి తమ అమూల్యమైన సందేశాలను ఇచ్చారని చెప్పారు. అలాగే కేబీఎన్ కాలేజీ యాజమాన్యానికి, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. కేబీఎన్ కాలేజీ సెక్రటరీ తూనుకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్వాహకులు జివి పూర్ణచంద్, గుత్తికొండ సుబ్బారావు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ హైస్కూల్ కమిటీ ఏవో డాక్టర్ వి. నారాయణరావు, మహాసభల నిర్వహకులు సుబ్బారావు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న టిటిడి ఇఒ శ్యామలరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ జె.శ్యామలరావు దంపతుల వారు ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఇఒ శేషవస్త్రం, ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

హుండీల ఆదాయం రూ.2.10 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి మహామండపం 6వ అంతస్తులో మంగళవారం హుండీలు లెక్కించారు. రూ.2,10,58,165లు, కానుకల రూపంలో బంగారం: 120 గ్రాములు, వెండి: 10 కేజీల 535 గ్రాములు సమర్పించుకున్నారు. విదేశీ కరెన్సీ యుఎస్‌ఎ- 98 డాలర్లు, సౌదీ - 535 రియాల్స్, యూరప్ - 20 యూరోలు, యుఎఇ- 60 దిర్హామ్స్, కెనడా - 5 డాలర్లు, సింగపూర్ - 44 డాలర్లు, మలేషియా - 10 రింగేట్లు సమర్పించుకున్నారు. ఆలయ ఈవో కెఎస్ రామారావు, డీప్యూటీ ఈవో ఎమ్.రత్న రాజు, దేవాదాయ శాఖ అధికారులు, ఏఈఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీసు సిబ్బంది, అమ్మవారి సేవాదారులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

50వ డివిజన్‌లో దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్లో దోమల ఉధృతి నివారణ చర్యలు చేపట్టాలని, శానిటేషన్ అభివృద్ధి పరచాలని కోరుతూ కౌన్సిల్లో, పలుమార్లు అధికారులకు చేసిన ఫిర్యాదు మేరకు ఈరోజు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు మాట్లాడుతూ 60 మంది సిబ్బందితో 170 సచివాలయం పరిధిలో యాంటీ లార్వా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డ్రైనేజీ పారుదల ఎత్తు పల్లాల వల్ల నీటి ప్రవాహం సక్రమంగా జరగకపోవడం వల్ల దోమల ఉత్పత్తి పెరుగుతుందని దీని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మలేరియా సెక్షన్ వన్ ఎస్.ఐ. ఎస్.కే. రాంబాబు, శానిటరీ ఎస్ఐ రవిశంకర్ పాల్గొన్నారు.

మామిడి రైతులకు సలహాలు, సూచనలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలంలోని తాతకుంట్ల, మిట్ట గూడెం గ్రామాలలో జిల్లా ఉద్యానవన అధికారి పి.బాలాజీ కుమార్ మరియు మండల ఉద్యాన అధికారి నరేంద్ర కుమార్ వివిధ మామిడి తోటలను పరిశీలించి మామిడి రైతులకు సలహాలు,సూచనలను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మామిడిలో తామర పురుగులు, నల్ల తామర పురుగుల ఉధృతి ఎక్కువగా వుందని వాటిని సకాలంలో గుర్తించి సమగ్ర సంరక్షణ చర్యలు తీసుకుంటే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అంతేకాక రాత్రి, పగలు మధ్య ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎక్కువగా వుండటం, విచక్షణా రహితంగా పురుగు మందుల వాడకం వల్ల ఈ పురుగు ఉధృతి ఎక్కువగా వుంటుందని తెలిపారు. నీలి రంగు జిగురు అట్టలను ఎకరానికి 40-50 ఏర్పాటు చేయాలని పూత ప్రారంభ దశలో వేపనూనె 10,000 పి పి ఎం ఒక లీటరు నీటికి 1 ఎం ఎల్ లేదా 1500 పి పి ఎం ఒక లీటరు నీటికి 2 ఎం ఎల్ కలిపి పిచికారి చేయాలి.అదేవిధంగా గానుగ నూనె ఒక లీటరు నీటికి 2 ఎం ఎల్ లేదా గానుగ సబ్బు 7.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి.రసాయన పద్ధతిలో పిప్రోనిల్ 2 ఎం ఎల్ లేదా అసిఫేట్ 1.5 మిల్లీ గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 గ్రాములు లేదా థయోమిథాక్సం 0.3 గ్రాములు లేదా డైమిథోయేట్ 2 ఎం ఎల్ లేదా స్పినో సాడ్ 0.3 ఎం ఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాసరావు దిలీప్ గారు గ్రామ ఉద్యాన సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా...

ప్రజలపక్షంగా అలుపెరుగని ఉద్యమాలు

ప్రజాశక్తి - విజయవాడ

ప్రజా ఉద్యమాల రథ సారధిగా, ప్రజాపోరాటాల దిక్సూచిగా సిపిఎం ప్రజల పక్షాన నిలబడి నికరంగా పోరాడుతోంది. అది ఎన్నో ఏళ్లుగా గిరిజన ప్రాంతాల ప్రజలను హరిస్తున్న కిడ్నీ సమస్య దగ్గర నుంచి ఇటీవల ప్రజలపై ప్రభుత్వం వేసిన విద్యుత్ భారాలు, బుడమేరు వరద బాధితుల సమస్యల వరకు అలు పెరగని పోరాటాలు నిర్వహిస్తూనే ఉంది. ఉద్యోగులు, కార్మికులు, అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ తదితర అసంఘటిత రంగ కార్మికులు చేస్తున్న ఉద్యమాలకు సిపిఎం అండగా నిలిచి వారికి మద్దతుగా ఉద్యమిస్తూనే ఉంది. జనవరి 3, 4, 5 తేదీల్లో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ తిరువూరులో జరగనున్న నేపథ్యంలో గత మూడేళ్లలో జిల్లాలో ఆ పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలు - ఉద్యమాలు, తద్వారా ప్రజలకు ఉపశమనం కలిగించిన పలు అంశాలను మననం చేసుకోవడం సముచితంగా ఉంటుంది.

కిడ్నీవ్యాధి సమస్యలపై అలుపెరుగని పోరాటం

గత ఏడేళ్లుగా ఎ.కొండూరు, గంపలగూడెం, మైలవరం తదితర మండలాల్లో ముఖ్యంగా గిరిజన తండాల ప్రజల ప్రాణాలను కిడ్నీ వ్యాధి హరిస్తోంది. ఈ వ్యాధి బారినపడి గిరిజనులు పిట్టల్లా రాలిపోతున్నారు. ఈ నేపథ్యంలో కిడ్నీ వ్యాధి ప్రబలడానికి కారణమైన ఫ్లోరైడ్ సమస్య నుంచి సంబంధిత గ్రామాలకు విముక్తి కలిగించడానికి కృష్ణా నది నుంచి రక్షిత మంచినీటిని గ్రామాలకు తరలించాలని, కిడ్నీ బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏడేళ్లుగా సిపిఎం పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తోంది. ఫలితంగా ప్రభుత్వం విజయవాడ, జగ్గయ్యపేట, తిరువూరు, ఏ కొండూరు, నూజివీడు ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆయా గ్రామాలు, తండాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందిస్తోంది. ఉచితంగా మందులు పంపిణీ చేస్తోంది. ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది. మరోవైపు కృష్ణా జలాల పంపిణీకి మంచినీటి పైపులైన్ల ఏర్పాటు చేస్తోంది. ఈ పైప్‌లైన్ నిర్మాణం పూర్తయితే కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ కృష్ణా జలాలను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

ధాన్యం బకాయిల కోసం మూడేళ్లపాటు పోరాటం

అలాగే ఏ కొండూరులో ప్రాంతంలోని వరి రైతులకు 2021లో ఎఎంసి ద్వారా కొనుగోలు చేసి, మిల్లరు ఐపి పెట్టాడని, వ్యవహారం కోర్టులో ఉందని సాకులు చెబుతూ రూ.10.86 లక్షల ధాన్యం డబ్బులు పెండింగ్ పెట్టారు. ఈ డబ్బుల కోసం మూడేళ్లపాటు సిపిఎం పోరాడడంతో ఎట్టకేలకు ప్రభుత్వమే ఆ డబ్బులు చెల్లించాల్సి వచ్చింది. గత ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా సంస్థలను ప్రైవేటుగా మార్చుకోవడానికి అవకాశం ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ జగ్గయ్యపేట, నందిగామలో



వరద బాధితులకు భోజనం వడ్డిస్తున్న సిపిఎం నాయకులు

మూడు నెలలపాటు విద్యార్థులు చేసిన పోరాటానికి సిపిఎం పూర్తిగా అండగా నిలిచింది. విద్యార్థులకు మద్దతుగా నిలిచి పోరాడినందుకు విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలతోపాటు పార్టీ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ అలుపెరుగని పోరాటం ఫలితంగా ఎయిడెడ్ విద్యావ్యవస్థ కొనసాగుతోంది.

రిటైనింగ్ వాల్ కోసం ఏళ్ల తరబడి ఉద్యమం

విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని కృష్ణానది రిటైనింగ్ వాల్ నిర్మాణంపై ఏళ్ల తరబడి చేసిన ప్రజాందోళన ఫలితంగా గత ప్రభుత్వం రూ.220 కోట్లు కేటాయించి, రిటైనింగ్ వాల్ నిర్మించింది. ఇళ్ల పట్టాలు, రిజిస్ట్రేషన్లు, నిర్మాణం పూర్తిచేసుకున్న టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ 2023 జూన్ 13న విజయవాడ మ్యూజియం రోడ్డులో కలెక్టరేట్ వద్ద సిపిఎం నిర్వహించిన ధర్నాకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ విద్యుత్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. విజయవాడ గాంధీనగర్, సింగ్‌నగర్, కృష్ణలంక తదితర ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును సిపిఎం ఆధ్వర్యాన ప్రజలు అడ్డుకున్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎపి మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) 17 రోజులపాటు విజయవాడ ధర్నాచౌక్‌లో వేలాది మంది కార్మికులు చేపట్టిన దీక్షలు, వివిధ రూపాల్లో నిర్వహించిన ఆందోళనలకు సిపిఎం సంపూర్ణ మద్దతు నిచ్చి వారికి అలాగే అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు వారాల తరబడి ధర్నా చౌక్‌లో చేసిన ఆందోళనలకు సిపిఎం మద్దతునిచ్చి పోరాడింది. ఈసందర్భంగా పోలీసుల నిర్బంధాన్ని, అధికారుల వత్తిడిని తట్టుకొని సమరశీలంగా అంగన్‌వాడీలు, ఆశాలు పోరాడారు. టెర్మినేషన్ నోటీసులకు బెదరకుండా నిలబడ్డారు.



బుడమేరు, కృష్ణా వరదల్లో ప్రాణాలకు తెగించి సహాయ చర్యలు

విజయవాడ సింగ్‌నగర్, వన్‌టౌన్‌ను ముంచెత్తిన కృష్ణానది, బుడమేరు వరదల్లో 2.75 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఈసందర్భంగా సిపిఎం, ఆపార్టీ అనుబంధ సంఘాలు పూర్తి స్థాయిలో వివిధ రూపాల్లో సేవలు అందించారు. సిపిఎం శ్రేణులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించడతోపాటు మంచినీటి సరఫరా, వైద్య శిబిరాల ఏర్పాటు, మరీ ముఖ్యంగా పది రోజులపాటు 15 భోజన కేంద్రాలు ఏర్పాటు చేసి, 1.85 లక్షల మందికి భోజన వసతి కల్పించి కల్పించారు. వదర బాధితులకే కాకుండా సహాయ కార్యక్రమాలకు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన పారిశుధ్య కార్మికులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు సైతం భోజనాలు ఏర్పాటు చేసి సిపిఎం శ్రేణులు అందరి మన్ననలు పొందాయి. నేటికీ వరద సాయం అందని 30 శాతం మంది ప్రజలకు తక్షణమే సాయం అందించాలని సిపిఎం ఆందోళనలు నిర్వహిస్తూనే ఉంది. దాతలు



కిడ్నీ వ్యాధితో మృతిచెందిన వ్యక్తి ఇంటి దగ్గర ఆందోళన చేస్తున్న బాబూరావు తదితరులు

కూడా ముందుకు వచ్చి ఆర్థికంగా, వస్తురూపేణా పూర్తిగా తోడ్పాటునందించారు. ప్రజా సమస్యలపై ఉద్యమాలే కాదు ప్రజలు కష్టాల్లో ఉంటే వారికి సేవలు చేయడంలోనూ తాము ముందుంటామని సిపిఎం నిరూపించింది. వరద బాధితుల కోసం ఇంకా నందిగామ, ఇబ్రహీంపట్నం, కొండపల్లి, జగ్గయ్యపేట, మైలవరం ప్రాంతాల్లోనూ సేవా కార్యక్రమాలు నిర్వహించింది. పంటలకు తెగుళ్లు సోకి నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని రైతు, కౌలు రైతు సంఘాలకు మద్దతుగా నిలిచి వారికి పరిహారం అందే వరకూ మూడు నెలలపాటు సిపిఎం వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించింది. 80 మంది విజయవాడ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపునకు నిరసనగా ఆందోళనలు కొనసాగిస్తూనే మరోవైపు కార్మికులకు సంఘీభావ నిధిని వస్తురూపేణా సేకరించి, సరుకులు అందించింది. గత వైసిపి ప్రభుత్వం నీటి మీటర్లు పెట్టేందుకు సిద్ధపడగా, దీనికి వ్యతిరేకంగా సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణకు దిగి నీటిమీటర్లను అడ్డుకుంది. దీంతో ప్రభుత్వం తాత్కాలికంగా నీటి మీటర్ల ఏర్పాటును నిలిపివేసింది. చెత్త పన్నుకు వ్యతిరేకంగా సిపిఎం ఉద్యమించి నిరంతరం పోరాటాలు చేసింది. దీంతో కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ పన్నును రద్దు చేయక తప్పలేదు. తిరువూరు, విజయవాడ సింగ్‌నగర్లలో ప్రతి రెండు నెలలకొకసారి ప్రముఖ వైద్యులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది. ఈ శిబిరాలకు రెండు రాష్ట్రాలు, ఐదు జిల్లాల నుంచి వెయ్యి నుంచి 1500 మంది వచ్చి వైద్య సహాయం పొందుతున్నారు. తక్కువ ధరకే మందులు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నారు. మోటారు వెహికల్ చట్ట సవరణకు, జీఓ నెంబర్ 21కు వ్యతిరేకంగా ఆటో వర్కర్స్ యూనియన్ నిర్వహించిన పోరాటాలకు సిపిఎం మద్దతునిచ్చి వారికి అండగా నిలిచింది. ఇలా అనేక రూపాల్లో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాలను సైతం నిర్వర్తిస్తూ సిపిఎం ప్రజలకు అండదండలుగా నిలుస్తోంది.

డిఎస్‌ఎంసి పాఠశాలలో 'గణితోత్సవం'

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురంలోని దళవాయి సుబ్బరామయ్య (డిఎస్‌ఎంసి) నగరపాలక సంస్థ పాఠశాలలో మంగళవారం "గణితోత్సవం- గణితోత్సాహం- 2024" పేరుతో గణిత ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమాలకు పాఠశాల వేదికగా గణిత ముగ్గులు, గణిత పాటలు, గణిత ప్రాజెక్టులు, గణిత చార్ట్స్, గణిత సందేశాలు, గణిత శాస్త్రవేత్తల చిత్రపటాలు మొదలైన అంశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన కేబీఎన్ కళాశాల గణిత విభాగాధిపతి కల్మా సందేశం ఇస్తూ గణితం లేనిదే ఏ శాస్త్రం ముందుకు సాగదన్నారు. కెబిఎన్ కళాశాల తరపున ఈ పాఠశాలకు గణిత బోధన సామాగ్రిని కిట్ రూపంలో అందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతంగి కోటయ్య మాట్లాడారు. శ్రీనివాస రామానుజన్, ఇతర గణిత శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించారు. గణిత పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ధృవపత్రాలను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి.వి మురళీ ప్రసాద్, జ్యోతిర్మయి, సిహెచ్ వి ఎస్ వి ప్రసాద్, విజయ లక్ష్మి, శారద, అన్నపూర్ణ, వసంత లక్ష్మి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలలో గణిత చార్ట్స్, గణిత మోడల్స్

వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం స్థానిక పారిశుధ్య కార్మికులకు నూతన సంవత్సరం సందర్భంగా నూతన వస్త్రాలను మంగళవారం ఎంపిపి పిల్లి మెర్సి వనజాక్షి, గ్రామ సర్పంచ్ సాదుబాటు నాగమల్లేశ్వరి ఎంపిడిఒ చిన్న రాట్నాలు చేతుల మీదుగా అందించారు. అనంతరం డివైడర్లు మధ్యలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నెక్కళపు కుటుంబరావు వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి అనుమోలు శివ బాజీ ఇఒ ఇన్చార్జి ఇఓపిఆర్డి హరికృష్ణ కుమార్ పిల్లి రాజేష్ సాధుపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



టిడ్కో కాలనీలో ధర్నా నిర్వహిస్తున్న కాలనీ వాసులు

బెదిరింపులు ఆపాలని టిడ్కో లబ్ధిదారుల ధర్నా

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ టిడ్కో కాలనీలో బ్యాంకు యాజమాన్యం ఇళ్ళ మీదకు వచ్చి తాళాలు వేస్తామని చేసే బెదిరింపులు ఆపాలని కోరుతూ సి41 బ్లాక్ సెంటర్ వద్ద 100 మందితో మంగళవారం రాత్రి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకు ఉపాధ్యక్షులు శివరాంప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో అభివద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ మాట్లాడుతూ ప్రజలను బెదిరించి అరిచి నోటీసులు ఇచ్చి రోజుకు 10 ఫోన్‌లు చేసి దౌర్జన్యంగా ఎలాగైనా వసూళు చెయ్యాలని చేసే ప్రయత్నాలు తిప్పి కొడతామని హెచ్చరించారు. 2000 సంతకాలు పూర్తి చేసిన సందర్భంగా టిడ్కో కాలనీ ప్రజలకు అభినందలు తెలిపారు. ఇదే ఐక్యతతో పోరాటాన్ని ముందుకు తెసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సంబంగి రంగమ్మ, కమిటీ సభ్యులు వి.రంగారావు, సింగవరపు రాంబాబు, ఆదినారాయణ, మేరమ్మ, మాధవి, సైలాజ, గణేష్, కాలనీ సభ్యులు, దెంకడ లక్ష్మీ, ఎమ్.వరలక్ష్మి, సామ్రాజ్యం, ధనలక్ష్మి, నాగలక్ష్మి, రత్నకుమారి, అప్పారావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జెసికు సమస్యలు తెలుపుతున్న నాయకులు

ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : ధాన్యం సేకరణ లక్ష్యం అయిపోయిందన్న సాకుతో జిల్లాలో కొన్ని మండలాల్లో మిల్లర్లు రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ నిలిపివేశారని దీనివల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు ఆధ్వర్యంలో కత్తివెన్ను మండలం గ్రామానికి చెందిన రైతులు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. కత్తివెన్ను మండలం, చిన పాండ్రాక గ్రామలలో, చిన్న సన్నకారు. రైతులు దాదాపు 150 ఎకరాలలో వరిపంట కోతకోయవలసి ఉందని అయితే మా గ్రామంలో ఉన్న జయకష్ణ , మణికష్ణ రైస్ మిల్లులు మాకు నిర్దేశించిన లక్ష్యం పూర్తి అయినందున ఇక, ధాన్యం కాను గోలు చేయబోమని చెబుతున్నారని దీంతో ఆ ప్రాంత రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. కాబట్టి జిల్లా ఉన్నతాదికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతులు రాజు,నాగేంద్ర బాబు,ఆది శేషు,రాము,శ్రీను,తదితరులు ఉన్నారు.

యువ కెరటాలు -2025ను విజయవంతం చేద్దాం : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : యువతలోని నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యంగా జనవరి 3,4 తేదీలలో యువకెరటాలు - 2025 నిర్వహించనున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం కలెక్టరేట్లో జిల్లా అధికారులు, కాలేజీ యాజమాన్యాలు, పార్టీ నాయకులతో యువకెరటాలు -2025 కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. వివేకానందుడి జయంతి సందర్భంగా గతంలో యువ దినోత్సవాలు నిర్వహించామని, 2014 నుండి 2019 వరకు నిర్విఘ్నంగా కొనసాగించామన్నారు. ఎన్నో కళలకు, నైపుణ్యాలకు మచిలీపట్నం నెలవు అని, అలాంటి ప్రాంతం కొంత కాలంగా నిరాదరణకు గురవ్వడం బాధాకరం అన్నారు. ఇక్కడ చదువుకున్న పిల్లలు దేశ విదేశాల్లో మెరుగైన స్థానాల్లో ఉన్నారన్నారు. ఇక్కడి నుండి ఎక్కడికో వెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఆ పరిస్థితిని మార్చాలనే లక్ష్యంతోనే యువ దినోత్సవాలు, యువ కెరటాలు కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని ఇక్కడి యువతకు ఇక్కడే ఉద్యోగాలివ్వాలని, ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదగాలని, వారిలో ఉన్న మన మచిలీపట్నం నుండి ఎదిగిన గ్రీన్ కో అధినేత ఈ సమావేశాలకు ముఖ్యఅతిధిగా రాబోతున్నారన్నారు. జడ్పీ సి ఇ ఓ,కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖాధికారి పి వి జె.రామరావు, మెప్మా పిడి పి. సాయిబాబు పాల్గొన్నారు.

త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

- బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్, డైరెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సన్నాహ ఏర్పాట్లపై మంగళవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్, డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీనివాసరావులతో కలిసి మచిలీపట్నం లేడీ యాంపిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృతికా శుక్లా మాట్లాడుతూ జనవరి మూడో తేదీన మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపోట్లు లేకుండా అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. మంత్రి కార్యక్రమం అధికారికంగా ఖరారు కావలసి ఉందన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత, ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలలకు గుర్తింపు తీసుకురావాలని ఇంటర్మీడియట్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠ్యపుస్తకాలు అందరికీ అందాయా, లెక్చరర్ల బోధన ఏ విధంగా ఉంది అని విద్యార్థులను అడిగి సంతప్తి వ్యక్తం చేశారు. డిజిటల్ క్లాస్ రూమ్ లో ఆన్లైన్ పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిలబస్ పూర్తయినందున పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉండాలని, తక్కువ సమయం ఉన్నందున పాఠ్యాంశాలపై పట్టు సాధించాలన్నారు. బాగా చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని ఆమె విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ సమావేశంలో ఆర్జెడి ఐ.శారద, డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పిబి సాల్మన్ రాజు, డీఈవో రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ పి సుందర్ లక్ష్మి ఉన్నారు.



పుస్తకాలు పరిశీలిస్తున్న కృతికా శుక్లా


సాంకేతిక శిక్షణతో మెరుగైన అవకాశాలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : సాంకేతిక నైపుణ్య శిక్షణతో ఇంజనీరింగ్ లో మెరుగైన అవకాశాలు ఉంటాయని ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రీసోర్స్ పర్సన్ అశ్విన్ కుమార్ అన్నారు. మండలంలోని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల లో బిటెక్ విద్యార్థులకు ఎపి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈఓయు నెట్,ఐబిఎం కంపెనీల ఆద్వర్యంలో వారం రోజులుగా నైపుణ్య శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్న అశ్విన్ కుమార్ మాట్లాడుతూ ఎబిఎం స్కిల్ బుల్డ్ అనే వెబ్ సైట్ తో ఆన్ లైన్ కోర్సుల పై ఇచ్చే శిక్షణ తరగతులను శ్రద్ధగా అవగతం చేసుకోవాలని, వాటి ఆధారంగా ఎస్సై న్ మెంట్స్ పూర్తి చేస్తూ ఇచ్చిన చిన్న చిన్న సాంకేతిక ప్రాజెక్టు లను పూర్తిచేస్తే ప్రస్తుత మార్కెట్ ట్రెండ్ ను అందిపుచ్చుకోగలం అని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ ప్రయత్నాలలో ఈ శిక్షణ సర్టిఫికెట్ కు చాలా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ వెబ్ సైట్ లో సుమారు 10 వేల కోర్సులు అందుబాటులో ఉన్నాయి అని వాటిని శ్రద్ధగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వారం రోజుల పాటు జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్ వి ప్రసాద్, సిఎస్ విభాగం అధిపతి ఎస్ఎం రాయ్‌చౌదరి పాల్గొన్నారు.



వ్యవసాయ రంగ అభివృద్ధిలో శాస్త్రవేత్తల కృషి అభినందనీయం

ప్రజాశక్తి-ఘంటసాల : వ్యవసాయ రంగ అభివద్ధిలో శాస్త్రవేత్తల కషి అభినందనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండల బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. ఘంటసాలలో ఉన్న కషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం "మినుము పంటలు సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు" జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం ఇతర దేశాల నుంచి తిండిగింజలను దిగుమతి చేసుకునే వారమని, నేడు ఇతర దేశాలకు భారతదేశం నుంచి ఆహార పదార్థాలను ఎగుమతి చేసే స్థాయికి వచ్చామంటే దాని వెనుక శాస్త్రవేత్తల కషి ఎంతో ఉందన్నారు. డాక్టర్ ఎంఎస్.స్వామినాథన్ తోపాటు మరి ఎంతోమంది శాస్త్రవేత్తలు వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందించారు అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగం అభివద్ధి చెందుతున్న నేటి తరుణంలో ఆ పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతాంగ సమస్యల పట్ల పోరాడిన గ్రామం ఘంటసాల అని, ఈ గ్రామంలో కెవికె ఏర్పడడం ఈ ప్రాంత రైతాంగానికి అదష్టమన్నారు. ఇక్కడ పనిచేస్తున్న శాస్త్రవేత్తలు నూతన వంగడాలను రూపొందించి రైతులకు అందించడంతోపాటు రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ వారి అభివద్ధికి కషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త సత్యప్రియ లలిత, శాస్త్రవేత్త మంజువాణి, సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వరమ్మ, ఏవో మురళీకష్ణ, టిడిపి నేతలు తుమ్మల చౌదరి బాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్



జష్వంత్‌ను అభినందిస్తున్న దృశ్యం

జాతీయ స్థాయి తైక్వాండోలో జష్వత్‌కు బంగారు పతకం

ప్రజాశక్తి-ఉయ్యూరు : న్యూఢిల్లీ రాజఘాట్ లోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఇటీవల జరిగిన 27వ ఆ ల్ ఇండియా తైక్వాండో అసోసియేషన్ ఐటీఎఫ్ తైక్వాండో చాంపియన్షిప్ అండర్-18 బాలుర 50 కేజీల విభాగంలో ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల 9వ తరగతి విద్యార్థి వల్లభాపురపు జష్వంత్ పాల్గొని బంగారు పతకం సాధించాడు. పోటీల్లో అత్య ంత ప్రతిభ కనపరచి జాతీయ స్థానంలో ప్రథమ స్థానంలో నిలచి బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకున్న జష్వంత్, అతనికి శిక్షణనిచ్చిన కరాటే, తైక్వాండో కోచ్ డి. శ్రీనివాస్‌ను మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఈవో బి. సుధారాణి, పాఠశాల ఇన్చార్జ్ హెచ్‌ఎం పీవీఎన్ మాధవ్, వ్యాయామ ఉపాధ్యాయులు జీవీ రమణ, జీఆర్ఎం లాల్ అభినందించారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాశక్తి-ఉయ్యూరు : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం కష్ణ చైతన్య కళాశాలలో ఘనంగా నిర్వహించారు. స్వతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాని జిల్లా కమిటీ సభ్యురాలు పూజిత ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని, ఎగ్జాములు జరిగే సమయంలో విద్యార్థులని ఇబ్బంది పెట్టకుండా హాల్ టికెట్లు ఇవ్వాలని, విద్యార్థులకు తోడ్పాటుతో పాటు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మత్తు పదార్థాలను అరికట్టాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల సహాయ కార్యదర్శి రాజా, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు కామ్రేడ్.శ్రావణి, విద్యార్థినిలు పాల్గొన్నారు



విలేకర్లు సమావేశంలో మాట్లాడుతున్న డివైఇఓ

సైన్స్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయండి : డివైఇఓ

ప్రజాశక్తి - గుడివాడ : జనవరి 2వ తేదిన గుడివాడలోని మాంటిస్సోరి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కృష్ణాజిల్లా స్థాయి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు డివైఇఓ ఐ.పద్మారాణి తెలిపారు. మంగళవారం స్థానిక కాకర్లవీధిలోని డివైఇఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 2వ తేది కష్ణా జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో జరిగే సైన్స్ ఎగ్జిబిషన్‌కు 75 రకాల ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యాక్రమాన్ని రాష్ట్రస్థాయి మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో పామర్రు ఎంఇఓ జి.పద్మావాణి, డిసిబి సెక్రటరీ జాన్‌సాహెబ్, ఉపాధ్యాయుడు పవన్, తదితరులు పాల్గొన్నారు.



న్యాయవాదులు విధులు బహిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. అనంతపురం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శేషాద్రి మరణానికి కారణమైన పోలీసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నందిగామ కోర్టులు విధులను న్యాయవాదులు బహిష్కరించారు. రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రభుత్వాలు న్యాయవాదులపై దాడులు జరగకుండా ప్రత్యేకమైన చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నంద్రు బాబు, విద్యాసాగర్, అద్దంకి మణిబాబు, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగంటి జీవరత్నం, సీనియర్ జూనియర్ న్యాయవాదులు కొనకంచి శ్రీనివాసరావు, ఆజాద్, దున్న కోటేశ్వరరావు, వరదబోయిన విజయ్ కుమార్, చిరుమామిళ్ల కిరణ్, మంగయ్య, ఎల్లయ్య, తారా సింగ్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేట : అనంతపురం బార్ అసోసియేషన్ న్యాయవాది బి.వి.శేషాద్రిపై పోలీసుల అక్రమ చర్యలను ఖండిస్తూ మంగళవారం జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో న్యాయవాదుల పాత్రను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, ఈ వి జగన్నాధరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఎ.కృష్ణయ్య, ఎం.ఆంజనేయులు, కె.శ్రీనివాసరావు, రావూరి ప్రసాద్, పూల నాగరాజు, కరిసే రత్నబాబు, శ్రీధర్, అశోక్, శేషకుమారి పాల్గొన్నారు.

మైలవరం : అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది బివి శేషాద్రి మరణానికి కారణమైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మైలవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా రాయచోటిలో సుదర్శన్ రెడ్డిపై, పొన్నూరులో దళిత న్యాయవాది బేతాళ ప్రకాష్ కుమార్‌పై ఎస్ఐలను వెంటనే విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎడి ప్రసాద్, వీటి కిషోర్, న్యాయవాదులు పివి శేషగిరిరావు, సత్యనారాయణ, రామకృష్ణ, రవికుమార్, తనూజ తదితరులు ఉన్నారు.

కేలండరు ఆవిష్కరణ

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతుందన్నారు.

- విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక సత్తుపల్లి రోడ్ లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యుల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ సోమవారం సాయంత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు చేతుల మీదుగా త్రీడీ క్యాలెండర్ ఆవిష్కరించిన కొలికపూడి ఫోటోతో కూడిన ఫ్రేమ్ తో ఉన్న కేలండర్లను ఆర్య వైశ్య పెద్దలు బహూకరించటం జరిగింది.



మైలవరంలో కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ వసంత

పిడిఎఫ్ అభ్యర్థిగా లక్ష్మణరావును గెలిపించండి

ప్రజాశక్తి - నందిగామ : 2025 మార్చిలో కృష్ణా, గుంటూరు జిల్లాల శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.ఎస్.లక్ష్మణ రావును గెలిపించాలని ప్రజా సంఘాలు కోరాయి. నందిగామ యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బొద్దుకోలు రమణయ్య అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో కె.ఎస్.లక్ష్మణరావు, వివిధ ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు. కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2007 శాసనమండలి తిరిగి పునరుద్ధరించిన తర్వాత గత 17 ఏళ్లలో పిడిఎఫ్ తరపున 14 మంది ఎంఎల్‌సిలుగా గెలుపొందారన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు, అంగన్వాడీలు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరుద్యోగులు ,ఉద్యోగుల రైతులు ,కౌలు రైతులు మొదలైన వారందరి సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తెచ్చామని చెప్పారు. న్యాయబద్ధంగా బయట జరిగే ఉద్యమాలన్నిటికీ మద్దతు ఇచ్చామని చెప్పారు. ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు కటారపు గోపాల్, పెన్షనర్ అసోసియేషన్ సెక్రటరీ కె.వి.ఎస్.ప్రసాద్, యుటిఎఫ్ నాయకులు గంగరాజు, యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, కార్మిక నాయకులు క్రి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు సైదులు, సంఘ నాయకులు పఠాన్ బాజీ, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి నాయక్, కామా ప్రభాకర్, వెంకటాద్రి, రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో ఐక్యతను చూపుతున్న లక్ష్మణరావు, తదితరులు

పట్టణంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మున్సిపల్ సమావేశంలో స్థానిక ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలకు పట్టణంలో పలు సమస్యలపై వైసిపి పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ 5వ వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వట్టెం మనోహర్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు వీధిలైట్లు మంచినీటి సరఫరా, రేషన్, కరెంట్, తదితర సమస్యలు పరిష్కరించాలి. నాలుగు నెలల క్రితం వచ్చిన వరదలవల్ల పేట ప్రజలకు జరిగిన ఆర్థిక నష్టంపై ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలి. వాటర్ పైపులు లీకేజీలు ప్రధానమైన రోడ్లు వెంట నీరు వృథాగా పోతుంది కావున వాటిని అరికట్టాలి. అక్రమ లేఔట్‌లపై చర్యలు తీసుకోవాలి ముఖ్యంగా బలుసుపాడురోడ్‌లోని అనాధికారంగా లేఔట్స్ ఎక్కువగా ఉన్నాయి. రోడ్లు అక్రమాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలి. పట్టణంలోని వీధి కుక్కలు, పిచ్చికుక్కలను నియంత్రణ సంరక్షణ కేంద్రాలకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ హఫీజున్నీసా, కోఆప్షన్ సభ్యురాలు షేక్ బషీరున్నిసా పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న మనోహర్

స్వీట్లు, కేకులు సిద్ధం

ప్రజాశక్తి - కంచికచర్ల : మండల కేంద్రమైన కంచికచర్లలో నూతన సంవత్సర వేడుకల సందడి ప్రారంభమైంది. మంగళవారం ఉదయం నుంచే వ్యాపారులు తమ దుకాణాలను ప్రత్యేకంగా టెంట్లు వేసి ఆకర్షణీయంగా అలంకరించారు. వినియోగదారులను ఆకర్షించేందుకు స్వీట్ షాపుల యజమానులు అనేక రకాల నేతి మిఠాయిలు అందంగా అలంకరించి సిద్ధం చేశారు. కూల్‌కేక్‌లతో పాటు వివిధ రకాల కేకులను అమ్మకానికి సిద్ధం చేశారు. రంగురంగుల రంగవల్లుల దుకాణాలు కూడా ఈ ఏడాది భారీగానే వెలిశాయి. రెడీమేడ్ దుకాణాలలో కూడా హడావుడి నెలకొంది. వినియోగదారులు ఉదయం నుంచే తమకు అవసరమైన వాటిని కొనుగోలు చేసేందుకు దుకాణాలకు తరలిరావడంతో మార్కెట్లో సందడి నెలకొంది. విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించబడిన షాపులు నూతన సంవత్సరం వేడుకలకు ఆహ్వానం పలుకుతున్నాయి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికే సందర్భంగా పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా చర్యలు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ఆర్టీసీ బస్సును వెనుక నుండి ఢీకొన్న ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలైన సంఘటన చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలో 65వ నెంబర్ జాతీయ రహదారి పెద్ద మోరి వద్ద మంగళవారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు ముంబై నుండి విజయవాడ వెళుతున్న ఆరంజ్ ట్రావెల్ బస్సు హైదరాబాదు నుండి గన్నవరం వెళుతున్న గన్నవరం ఆర్టీసీకి చెందిన సూపర్ లగ్జరీ బస్సును వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరంజ్ ట్రావెల్ బస్సులో గల ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్ సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఆరంజ్ ట్రావెల్స్ బస్సులో గల ప్రయాణికులను వేరే వాహనాల్లో పంపించారు.



ప్రమాదం జరిగిన ప్రాంతంలో వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ

తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వాలు సమస్యలు సృష్టించి, పరిష్కారం కాకుండా చేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. తిరువూరు నగర పంచాయతీ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ జి కస్తూరిబాయి అధ్యక్షతన మంగళవారం జరిగింది. తిరువూరు నగర పంచాయతీలోని శాంతినగర్, అశోక్‌నగర్ ప్రాంతాల్లో కొన్ని ఇళ్ల స్థలాలు దేవాదాయ మాన్యం భూములుగా ఉన్నాయని చెప్పి రిజిస్ట్రేషన్ అవటం లేదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు అమ్ముకోవటానికి అవకాశం లేకుండా పోయిందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కౌన్సిలర్ తంగిరాల వెంకట రెడ్డి కౌన్సిల్ సమావేశానికి హాజరైన ఎంఎల్ఎకు వివరించారు. ఇటువంటి సమస్యలు ఎ.కొండూరు, విస్సన్నపేట మండలాల్లో కూడా ఉందని, 22ఎ కింద నిషేధిత భూములుగా ఉన్నాయని ఎంఎల్ఎ చెప్పారు. నిజమైన రైతులు, లబ్ధిదారు భూమిలో ఉన్నప్పటికీ నిషేధిత రికార్డులో ఉంటున్నాయన్నారు. ఇలా అవటానికి అధికారులు ప్రభుత్వమేనని చెప్పారు. వైసిపి, టిడిపి వారు ఒకరిపై ఒకరు ఆరోపించడం కంటే అందరం కలిసి ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి వివరిస్తే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని ఎంఎల్ఎ అన్నారు.



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కొలికపూడి

ఎంపి శుభాకాంక్షలు

విజయవాడ : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వారి జీవితాల్లో కొత్త వెలుగులు రావాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆకాంక్షించారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబన వైపు అడుగులు వేయాలంటే, ప్రతి ఇంటి నుండి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు అందరికీ మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి మండలం లింగాల స్వగ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. చిల్లకల్లు సమితి మాజీ అధ్యక్షులు తొండపు రాధాకృష్ణమూర్తి 9వ వర్ధంతి సందర్భంగా జయప్రద ఫౌండేషన్ సహ కారంతో గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబి రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడి పి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎంఎల్‌సి తొండపు దశరథ జనార్దన్ పాల్గొన్నారు.

ముడిసరుకులు సేకరణ

ప్రజాశక్తి - విస్సన్నపేట : జనవరి 3,4,5 తేదీల్లో తిరువూరు లో జరుగుతున్న సిపిఐ(ఎం) పార్టీ జిల్లా 25వ మహాసభను జయప్రదం చేయాలని విస్సన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి రైతుల నుంచి పళ్ళు, కూరగాయలు భోజనాలకు అవసరమైన సరుకులను సేకరించి మంగళవారం తిరువూరు పంపినట్టు మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తిరువూరులో జరిగే జిల్లా మహాసభలు, నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అవుతుందని ఆయన అన్నారు. మహాసభలకు తమవంతు సహకారం అందించిన విస్సన్నపేట ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఎం.జ్ఞానరత్నం, కె.ధనలక్ష్మి, పి.ఏడుకొండలు, కె.రామకృష్ణ, సిఐటియు మండల అధ్యక్షులు ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బ్రెడ్, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నూతన సంవత్సర ఆరంభోత్సవం సందర్భంగా ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం జగ్గయ్యపేట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డివిజన్ లీగల్ అడ్వైజర్ జూనెబోయిన శ్రీనివాసరావు, డాక్టర్ పవన్ రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్ పర్సన్ వల్లాపురపు వెంకన్న బాబు, జిల్లా చైర్‌పర్సన్ పోలంపల్లి రాధా, డివిజన్ చైర్ పర్సన్ గోనెల పద్మావతి, నియోజకవర్గ చైర్‌పర్సన్ అనపర్తి పద్మావతి పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఐసిఎఐ విజయవాడ బ్రాంచ్ వారు మంగళవారం ఇన్వెస్టర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఎ ఎండియు దూమ్డి పనికృష్ణ పెట్టుబడిదారులు నష్టపోకుండా ఉండాలంటే ఏం చేయాలి, స్టాక్ మార్కెట్ మ్యూచువల్ ఫండ్స్ కమిటీని మార్కెట్లో పెట్టుబడి పెట్టేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాప్ ల ద్వారా లోన్లు, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఇళ్లరవి, ఎం.శ్రీనివాసరావు, సుందర్ పాల్గొన్నారు.




నేషనల్ గ్రీన్ క్రాప్సు రాష్ట్ర డైరెక్టర్ స్రవంతిని అభినందిస్తున్న దృశ్యం

ఒత్తిడి లేని విద్యా విధానం ఉత్తమం

- నేషనల్ గ్రీన్ క్రాప్సు రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి

ప్రజాశక్తి - గుడివాడ : ఒత్తిడి లేని విద్యా విధానం ఉత్తమమని నేషనల్ గ్రీన్ క్రాప్సు రాష్ట్ర డైరెక్టర్ పసుపులేటి స్రవంతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్, సత్యనారాయణపురంలోని విద్యాలయ, వికాస్ రెయిన్బో ఇంగ్లీషు మీడియం పాఠశాలను నేషనల్ గ్రీన్ క్రాప్సు రాష్ట్ర డైరెక్టర్ స్రవంతి సందర్శించారు ఈ సందర్భంగా ఆమె 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎన్విరాన్మెంటల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి లేని విద్యా విధానం ఉత్తమమని, ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసం పొందాలన్నారు. ప్రతి పాఠశాల 100శాతం ఫలితాలు సాధించాలన్నారు. సాధారణ విద్యార్థి కూడా వ్యక్తిత్వ వికాసం వలన అసాధారణ విద్యార్థిగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎంఈఓ బాలాజీ, వికాస్ రెయిన్బో హై స్కూల్ కరస్పాండెంట్ పుట్టి రామచంద్రశేఖర్, విద్యాలయ డైరెక్టర్ బొప్పన వెంకటవిజయ భాస్కర్, సీఆర్పీ నాగలక్ష్మి, ఆర్జా ప్రసాద్, నేషనల్ గ్రీన్ కార్ప్సు ప్రాజెక్ట్ ఆఫీసర్ గుత్తా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న దృశ్యం

అగ్నిప్రమాద బాధితుడికి సాయం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం, నక్కవానిదారికు చెందిన అప్పికట్ల.సుబ్బారావు నివాసం ఇటీవల అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. విషయాన్ని తెలుసుకున్న విక్కుర్తి.శ్రీనివాసరావు అప్పికట్ల సుబ్బారావును పరామర్శించి, 10,000 ఆర్థిక సహాయం చేసి, నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్ర్యమంలో బడే.వీరబాబు, పెద్ది.భాస్కరరావు, పరిసె.నాగమల్లేశ్వరావు, బడే.గాంధీ, బడే.వెంకటస్వామి, నాగం.బాపయ్య, విక్కుర్తి.రాంబాబు, విక్కుర్తి.రామకష్ణ, పాల్గొన్నారు.

తాగునీటి పథకాలు సత్వరమే పూర్తి చేయాలి : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాబోయే వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా, తాగునీటి పథకాల పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్డబ్ల్యూఎస్, గనులు, ఎపి విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివద్ధి సంస్థల ద్వారా పార్లమెంటు సభ్యుని నిధులు, సి ఎస్ ఆర్ నిధులు, డిస్టిక్ మినరల్ ఫండ్, నాబార్డ్ నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో వేసవిలో తాగునీటి సమస్య ఏర్పడకుండా తాగునీటి పథకాల పనులు, ఫిల్టర్ బెడ్ మరమత్తు పనులు వేగవంతం చేయాలని అన్నారు. సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు బాగా ఆలస్యం అవుతున్నాయని, పనుల పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు చేపట్టిన పనులు నాణ్యతతో త్వరగా పూర్తయ్యేలా చూడాలని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలన్నారు. జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నటరాజ్, ఏపీ విద్య సంక్షేమ మౌలిక వసతుల అభివద్ధి సంస్థ ఈఈ రాయన్న, ఆర్డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ లు పాల్గొన్నారు .

వరద నష్టపరిహారంపై విచారణ నిర్వహించాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలో వరద నష్టపరిహారం పంపిణీలో అవకతవకలు జరిగాయని వరద నష్టపరిహారంపై విజిలెన్స్ ఎంక్వైరీ నిర్వహించాలని సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోసూరి శివ నాగేంద్రం అన్నారు. మండలంలోని వల్లూరు పాలెం గ్రామంలో మంగళవారం పార్టీ నాయకులు ఒంద్రు నాగేశ్వరరావు, ఏమినేని లెనిన్ తోకలసి పత్రికా సమావేశం నిర్వహించారు. వరద నష్టపరిహారం పంపిణీ వ్యవహారంలో మండలంలో పూర్తిగా అవకతవకలు జరిగాయని నిజమైన అర్హులకు పరిహారం అందకుండా అనర్హులకు, బినామీల పేర్లతో వ్యవసాయ శాఖ అధికారులు పరిహారాన్ని జమ చేశారని, రైతును నిట్ట నిలువునా ముంచిన వ్యవసాయాధికారి జి నాగేశ్వర రావుపై తగు చర్యలు తీసుకుని నిజమైన రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రైల్వే ప్లైఓవర్ వంతెన నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామ సర్పంచ్ శీలం రంగారావు గ్రామ పంచాయతీ పాలక వర్గం నిర్వహించారు.. రైల్వే ట్రాక్ పై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి పంచాయతీ పాలకవర్గం గ్రీన్ సిగ్నిల్ తెలుపుతూ తీర్మానం చేశారు. రైల్వే బ్రిడ్జి సంబంధించిన భూములకు సంబంధించి ఇప్పటికే సర్వే పూర్తి చేశారని తెలిపారు. గతంలో రైలు వచ్చినప్పుడుల్లా గేటు మూయడటంతో ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దింతో విద్యార్థులు, ఉద్యోగస్తులు, వద్దులు ఇలా అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసుకుంటే నిడమానూరుతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కష్టాలు తీరుతాయని సర్పంచ్ శీలం రంగారావు ఆశాభావం వ్యక్తం చేశారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం : కూటమి ప్రభుత్వంలోని రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివద్ధి చెందుతుందని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మంగళ వారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు వద్ద నుండి కానూరు వెళ్లే రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. గ్రామాల్లో రోడ్లు అభివద్ధి చేయడానికి వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించిందన్నారు. ముందుగా ప్రధాన రహదారుల్లో గోతులను పూర్చడం జరిగిందని, తర్వాత గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-గన్నవరం : గ్రామాల్లో వివాదాలు లేని భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వెంకట శివయ్య అన్నారు. కేసరపల్లి సచివాలయం వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. వెంకట శివయ్య మాట్లాడుతూ.. రెవెన్యూ రికార్డుల్లో తప్పు పడిన వాటిని సరి చేయడానికి, భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు వేదిక అని చెప్పారు. అసైన్డ్ భూములను విక్రయించడం కుదరదన్నారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి మౌనిక , మాజీ ఎంఎల్‌ఏ మూల్పూరు బాలకష్ణరావు, కూటమి నాయకులు మూల్పూరు మాధవన్ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని శేరీ కల్వపూడి పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ బి లోకరాజు భూ సమస్యల వాటి పరిష్కారాల గూర్చి రైతులకు వివరించారు. ఈ సదస్సులో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొని తమ అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఎం ఆర్ ఐ పి.శివకుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఈవోపిఆర్‌డిపై దాడిపట్ల నిరసనలు



బందరులో నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పెనమలూరు మండల ఈఓపీఆర్డీ బొమ్మసాని శ్రీనివాసరావుపై జరిగిన దాడిని ఖండి స్తూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి ఉద్యోగులు నిరసన తెలిపారు. దాడిచేసిన వారిపై తగు చర్యలు తీసుకుని ఇటువంటి చర్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శేషగిరిరావుకు వినతిపత్రం అందచేశారు. శివ శంకర్ ఇతర ఉద్యోగులు పాల్గొ న్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** పెనమలూరు మండలంలో మండల విస్తరణాధికారిగా పని చేస్తున్న బొమ్మసాని శ్రీనివాసరావుపై ముప్పళ్ళ భద్రి నారాయణ అనే వ్యక్తి అనైతికంగా జరిపిన దాడి అమానుషమని మచిలీపట్నం మండల పరిషత్ అభివద్ధి అధికారి సిహెచ్. వెంకటేష్ పేర్కొన్నారు. పెనమలూరు మండలంలో విస్తరణాధికారిగా ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగిని తాను చెప్పినట్లుగా నివేదిక రాయమని ఆగ్రహించి మండల పరిషత్ కార్యలయములోనే దాడి చేసి అవమాన పరచినందుకు నిరసనగా మచిలీపట్నం మండలంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బందితో నల్లబ్యాడ్జీలతో కలిసి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి డి. శివ రామ కష్ణా శర్మ గ్రామ పంచాయతీల కార్యదర్శులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు దాడి ఘటన పై విచారం వ్యక్తం చేసి సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఇటీవల కాలంలో మండల పరిషత్ ఉద్యోగులపై పెరిగిన దాడులను ఖండిస్తూ అవనిగడ్డ మండల పరిషత్ ఉద్యోగులు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడి చేయడంతో పాటు పెనమలూరు ఈవోపీఆర్డి బి శ్రీనివాసరావు పై ఆఫీసులోనే దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పొందావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం మరియాదేవి, యు పి ఆర్ డి ఏ అరుణకుమారి, పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు మంగళవారం గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని డోకిపర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలలపై జరిగే నేరాలు, రహదారి భద్రతా పై,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సుమారు 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరుకాగా వారి భద్రత, నేరాలపై గుడ్లవల్లేరు ఎస్సై ఎన్.వి.వి సత్యనారాయణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలికలకు ఏవైనా బ్యాడ్ టచ్ సంఘటనలు ఎదురైనపుడు ఎలా స్పందించాలి, సైబర్ మోసాలకు బలికాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు, వాటి వల్ల వ్యక్తిగత సామాజిక జీవితంపై కలిగే ప్రభావాలను గురించి విద్యార్థులకు వివరించారు.



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

'త్రివేణి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - గుడివాడ : ఏపీ ప్రైవేట్ స్కూల్స్ డెమోక్రటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో త్రివేణి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. మంగళవారం స్థానిక పాటిమిద త్రివేణి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించే కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఎన్.శివశంకర్ మాట్లాడుతూ డివిజన్ స్థాయి క్రీడా పోటీలలో త్రివేణి విద్యార్థిని, విద్యార్థులు 200 మీటర్లు పరుగు పందెంలో ఎం. కేశ్వనాథ్‌కు ప్రథమ, కె.వరలక్ష్మీ ద్వితీయ, ఓ.కౌశిక్ తృతీయ, లాంగ్ జంప్‌లో జి.జొషిత్‌కు ద్వితీయ, షార్ట్‌పుట్‌లో బి.పవన్‌కు ప్రథమ, ఖో-ఖో ప్రథమ, కబడ్డీలో ద్వితీయ తదితర విభాగాలలో 32 బహుమతలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందరికీ అన్న ప్రసాదం అందాలి : ఈఒ

ప్రజాశక్తి-పెడన : ఈనెల 5వ తేదీన పట్టణ గ్రామ దేవత అయిన పైడమ్మ అమ్మవారి అన్నదానాన్ని పురస్కరించుకుని కమిటీ సభ్యులతో ఆలయ ఈవో తిక్కెట్టి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు ఆలయంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న సమారాధనకు వచ్చే భక్తులకు ప్రసాదం అందరికి అందేలా చర్యలు చేపట్టాలని ఆలయ ఈవో వీర వెంకట మోహన్ రావు సూచించారు. ఆహార పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు లోపించకూడదని అలాగే భక్తులు గంటల తరబడి క్యూలైన్లో నిలబడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. దాదాపు 15 వేల మందికి పైగా భక్తులు ఈ కార్యక్రమానికి రానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. వీరికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తిక్కశెట్టి వివరించారు.

మరిన్ని వేడుకలు జరుపుకోవాలి

ప్రజాశకి- పెడన : నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా మరిన్ని వేడుకలను నియోజకవర్గ ప్రజలందరూ ఇలాగే జరుపుకోవాలని పెడన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఉప్పాల రమేష్ (రాము) ఆకాంక్షించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటనలో విడుదల చేశారు. నియోజకవర్గ పరిధిలోని పట్టణ, రూరల్ మండలం తో పాటు గూడూరు, బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల ప్రజలకు ఆయన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. పాడి పంటలతో రైతు కుటుంబాలు వెల్లివిరియాలని, యువతకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

10 నుండి నగరంలో ప్రాపర్టీ షో

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జనవరి 10 నుండి 12వ తేదీ వరకు నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్లో క్రెడాయిూ ప్రాపర్టీ షో జరుగుతుందని క్రిడాయ్ విజయవాడ చాప్టర్ అధ్యక్షులు డి.రాంబాబు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ప్రాపర్టీ షోకి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికీ సొంతింటి కల అని, దానిని నెరవేర్చడానికి తమ సంస్థ ప్రతి ఏటా ప్రాపర్టీ షో నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రాపర్టీ షోలో వివిధ రియల్ ఎస్టేట్ సంస్థలు, గృహ నిర్మాణ సంస్థలు, తమ స్టాల్ ఏర్పాటు చేయనున్నాయన్నారు. బ్యాంక్ సంస్థలు స్టాల్ ఏర్పాటు చేస్తున్నాయని అవసరమైన వారికి రుణాలివ్వనున్నట్లు తెలిపారు.

ఎల్‌బిఆర్‌సిఇ అధ్యాపకునికి పిహెచ్‌డి

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకులు శ్రీలం రామి రెడ్డికి పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మంగళవారం ఒక ప్రకటనల తెలిపారు. నిట్ – పట్నాలో మెకానికల్ విభాగంలో చేసిన పరిశోధనకు పి.హెచ్.డిని ప్రదానం చేశారు. ఈ పరిశోధనలో డాక్టర్ సరోజ్ కుమార్ సారంగీ, ప్రొఫెసర్ నిట్ జంషెడ్పూర్, మెకానికల్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలో జరిగిందన్నారు. ఈ పరిశోధనలో మామిడికాయ గింజల నూనె ఎస్టర్ ఆప్టిమైజ్ చేయబడిన ఇంధన మిశ్రమాల డీజిల్ ఇంధన ప్రత్యామ్నాయంగా పనితీరు విశ్లేషణ, ప్రయోగాత్మక మూల్యాంకన, కాలుష్య నివారణ, డీజిల్ ఇంజిన్ ఉత్పాదకతను పెంచుతుందన్నారు. కళాశాల యాజమాన్యం, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎమ్.బి. ఎస్.ఎస్.రెడ్డి సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

సమస్యల పరిష్కరించాలని జెవివి వినతి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నగర పంచాయితీలో నెలకున్న సమ స్యలను పరిష్కరించాలని కోరుతూ జనవిజ్ఞాన వేదిక(జెవివి) తిరువూరు కమిటీ సభ్యులు కమి షనర్ లోవరాజు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పట్టణంలో కొన్ని కాలనీలకు నేటికీ తాగునీరు పైపు లైన్లు లేవని, ప్రతి బజారులో కుక్కలు, కోతులు తిరుగుతూ ప్రజలను భయ బ్రాంతులకు గురిచేస్తున్నాయని, ప్రధాన రహదా రులల్లో పశువులు పడుకొని ఉండుట వల్ల వాహనచోదకులు ప్రమాదలకు గురవుతున్నా రాని జెవివి నాయకులు వివరించారు. జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ గంగాధర్, తిరువూరు శాఖ అధ్యక్షులు ఎం.సుధాకర్, ఉపా ధ్యక్షులు కె పాపారావు పాల్గొన్నారు.

దేవస్థానం హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తిరుమలగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హుండీలను మంగళవారం నందిగామ డివిజన్ తనిఖీ దారు, సేవా సమితి వారి సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించారు. స్వామివారి హుండీల ద్వారా ఆదాయం రూ.25లక్షల 27వేల 733లు, బంగారం 45 గ్రాములు, వెండి 220 గ్రాములు, శివాలయం హుండీ రూ.35678లు, అన్నదానం హుండీ రూ.49637 వెరసి రూ.2613048 వచ్చి ఉన్నవని, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భరద్వాజ్, ఆలయ అర్చకులు రామకృష్ణాచార్యులు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎం.కె.టి.ఎన్.వరప్రసాద్ తెలిపారు.

సంపద సృష్టి దిశగా అడుగులు : సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : ఏడు నెలల పాలన – వెలితి పాలన అని, అన్నివర్గాల వారిలో అంతులేని సంతృప్తి... సంతోషంగా ఉందని ఎపి ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా తంగిరాల సౌమ్య ప్రజాశక్తితో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక దుస్థితిని చక్కదిద్దుతూనే, సంపద సృష్టి దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. సామాజిక పింఛన్ రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచి పింఛన్ దారుల ముఖాల్లో చిరునవ్వులు పూయించారని తెలిపారు. రూ.5తో అన్న క్యాంటీన్లను ప్రారంభించడం మరో మంచి కార్యమని తెలిపారు. నిర్మాణ రంగం పుంజుకునేలా నూతన ఇసుకపాలసీ గత ప్రభుత్వం దోపిడీ వనరుగా మార్చుకున్న ఇసుకను ఇదివరకటి మాదిరే ప్రజలకు ఉచితంగా చంద్రబాబు సర్కార్ తీసుకున్న నయా నిర్ణయం నిర్మాణ రంగంతో పాటు, అనుబంధ రంగాలకు కొత్త ఊపిరిపోసిందనే చెప్పారు. కల్తీ మద్యానికి స్వస్తి.... గంజాయి, ఇతర మాదకద్రవ్యాల కట్టడికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారన్నారు. రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై కూటమి ప్రభుత్వం వెంటనే దృష్టి సారించిందన్నారు.

తెల్లవారుజాము నుంచే పింఛన్లు పంపిణీ

ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల మంగళవారం తెల్లవారుజామునుంచే పింఛన్లు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరం నేపథ్యంలో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అధికారులు, నాయకులు ఈ పంపిణీల్లో పాల్గొన్నారు. తెల్లవారు జామునే పింఛన్లు చేతికందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి - విజయవాడ : పేదలకు సామాజిక భద్రత కల్పించి ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ భరోసా పథకాన్ని అమలుచేస్తోందని క్షేత్రస్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణలో కొత్త సంవత్సరం నేపథ్యంలో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, చిట్టినగర్‌తో పాటు వివిధ కాలనీల్లో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,30,619 పెన్షన్లకు రూ. 98.19 కోట్లు అందజేయడం జరుగుతోందన్నారు. ఉదయం ఆరింటికే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎన్‌టీఆర్ భరోసా మొత్తాన్ని లబ్ధిదారుల చేతిలో పెడుతుంటే వారు ఎంతో ఆనందిస్తున్నారన్నారు. **విజయవాడ :** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం అజిత్ సింగ్‌నగర్, డాబా కొట్లు పరిసర ప్రాంతాల్లో పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వారిని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ పర్యటనలో కమిషనర్‌తో పాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు.సి.డి) వెంకటనారాయణ, ఇన్చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామ పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నందిగామ పట్టణం ఏడవ వార్డులో కూటమి నేతలు అధికారులతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఆరేడు నెలలకు ఒకసారి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికామన్నారు. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు పింఛను ఇచ్చే విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. అంబరుపేట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పించన్లు నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ మంగళవారం పంపిణీ చేశారు. **జగ్గయ్యపేట :** పట్టణంలో 12వ వార్డు విద్యానగర్‌లో వార్డు కౌన్సిలర్ వేదులపురి అలేఖ్య సైధా ఆధ్వర్యంలో పెన్షన్ల పంపిణీలో ఎంఎల్‌ఎ శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. **భవానీపురం :** డివిజన్‌లో పెన్షన్లు పంపిణీలో భాగంగా మంగళవారం సిపిఎం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వ రద్దు చేసిన పింఛన్లు పునరుద్ధరణ చేయాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధం లేకుండా పెన్షన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. సదరం మెడికల్ సర్టిఫికెట్లు ప్రక్రియ రెగ్యులర్‌గా కొనసాగించాలని, సంక్రాంతి లోపు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, లేనియెడల పెన్షన్ దారులతో ఆందోళన చేస్తామని తెలిపారు.



విజయవాడలో పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్ల్ లక్ష్మీశ వద్ద ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారుడు



విద్యుత్ బిల్లులు దహనం

ప్రజాశక్తి - విజయవాడ : ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, ట్రూ ఆఫ్, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఆపాలని కోరుతూ మంగళవారం రాధానగర్" జి" ప్లస్ త్రీ అపార్ట్మెంట్ల వద్ద 62వ డివిజన్ సి.పి.ఎం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులను ఆపార్టీనాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు మాట్లాడుతూ జనవరి 7న విద్యుత్ రెగ్యులేటరీ అధికారులు విద్యుత్తు అభ్యంతరాలపై నిర్వహిస్తున్న సదస్సుకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ నగర కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, 62,డివిజన్ సి.పి.ఎం శాఖ కార్యదర్శులు యం. రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



మహిళల కోసం జీవిత బీమా

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన, జీవిత బీమా పరిశ్రమలో మొట్టమొదటి ఆరోగ్య ఉత్పత్తి 'ఐసిఐసిఐ ప్రూ విష్'ని విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఎం.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఐసిఐసిఐ ప్రూ విష్ రొమ్ము, గర్భాశయ ముఖద్వార, గర్భాశయ కేన్సర్లు, గుండె జబ్బుల వంటి క్లిష్టమైన వ్యాధుల నిర్ధారణపై ఆరోగ్య కవర్ మొత్తంలో 100 శాతం తక్షణమే చెల్లిస్తుందన్నారు. ముఖ్యంగా, ప్రీమియం మొత్తం 30 సంవత్సరాల పాటు స్థిరంగా ఉంటుందని తెలిపారు. ఈ ఉత్పత్తి మరొక ముఖ్యమైన లక్షణం ప్రీమియం హాలీడే అన్నారు. కస్టమర్ ప్రీమియం చెల్లింపు వ్యవధిలో ఎప్పుడైనా 12 నెలల పాటు ప్రీమియంలను చెల్లించకుండా ఉండే అవకాశం ఉందన్నారు. కస్టమర్లకు ప్రసూతి సమస్యలు, నవజాత పుట్టుకతో వచ్చే వ్యాధులకు సంబంధించిన కవర్ తీసుకునే అవకాశాన్ని కూడా అందిస్తుందని తెలిపారు.

విజయవాడ స్టేషన్‌లో

ఐఆర్ సిటిసి స్విగ్గీ భాగస్వామ్యంతో అత్యధిక డెలివరీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రముఖ ఆన్ లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫారం స్విగ్గీ 21,793 డెలివరీలతో దేశంలోనే అత్యధిక సంఖ్యలో రైలు ఆర్డర్‌లను అందించడం ద్వారా ఐఆర్‌సిటిసి స్విగ్గీ భాగస్వామ్యంలో విజయవాడ రికార్డు సృష్టించిందని స్విగ్గీఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిద్ధార్థ్ భకూ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. రైళ్లలో కంఫర్ట్ ఫుడ్ నుండి డైనింగ్ అవుట్ అడ్వెంచర్స్ వరకు 2024లో విజయవాడ స్విగ్గీ ఎలా ఉంది అనే అంశాలపై చేసిన అధ్యయనం వివరాలను ఆయన వెల్లడిం చారు. విజయవాడలో మును పెన్నడూ లేని విధంగా ఆహారం పట్ల మక్కువతో 2024 జరుపుకుందన్నారు. స్విగ్గీ నగరంలో తన పాదముద్రను విస్తరించడంతో, విజయవాడ ఆహార కథనంలో ఇది ముఖ్యమైన భాగంగా మారిందన్నారు.

నగరవాసులు చికెన్ బిర్యానీపై 6.08 లక్షల ఆర్డర్‌లతో ఇది విజయవాడకు ఇష్టమైన వంటకం అని తేలిందన్నారు. వెజ్ ఇడ్లీ, వెజ్ దోస బ్రేక్‌ఫాస్ట్ స్టేపుల్స్‌కు లక్షల ఆర్డర్లు వచ్చాయన్నారు. చిరుతిండి విషయానికి వస్తే, విజయవాడ క్రిస్పీ చికెన్ నగ్గెట్స్‌ను ఇష్టపడిందని, ఆ తర్వాత పొటాటో ఫ్రైస్ చికెన్ రోల్స్‌ను ఇష్టపడతారన్నారు. చాక్లెట్ లావా కేక్, బెల్జియన్ చాక్లెట్ వాఫిల్, బెల్జియన్ చాక్లెట్ కేక్ కి మంచి డిమాండ్ ఉందన్నారు. విజయవాడలో పండుగల సమయంలో కూడా ప్రత్యేకంగా ఆర్డర్‌లు వచ్చాయని, రంజాన్ పండుగకు 9,571 ఆర్డర్‌లు లభించాయని, దీపావళి పండుగకు స్విగ్గీకి పెద్ద ఎత్తున ఆర్డర్ లభించేయని కాజా, మిల్క్ కేక్, పూర్ణం బూరెలు, చూర్ణా వంటి ప్రత్యేకమైన డెజర్ట్‌లను ఎంచుకున్నారనీ చెప్పారు. మొత్తం మీద విజయవాడ నగరవాసులు ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లకు స్విగ్గీని ప్రధానంగా ఎంపిక చేసుకున్నట్టు చెప్పారు.

'నూతన సంవత్సరం - ఆశల దీపం'

కవికాలమ్

ఓ నూతన సంవత్సరమా!
కొత్త ఏడాదికి ఆరంభమా!
ఆరంభానికై మనిషి పడే!
అనంత సంబురమా!

అది కొంగొత్త ఆశల దీపం!
ఎన్నెన్నో కోర్కెల రూపం!
కళ్లారా చూడాలని!
మనిషి పడే తాపత్రయం!

సంతోషపు తనువుకై
మది చేసే తొలి సంతకం!
చలికాలపు రాగానికి
తొలి సూర్య కిరణం!

ఆనందదారులు వేస్తానని!
మనుషులను నీకై మలిచేవు!
ఎంచక్కా చిందులేపించేవు!
అజాగ్రత్త మత్తులో హానివై నిలిచేవు!

ఉన్నతంగా బ్రతకాలని మనిషి ఆరాటం!
ఆరాటానికై తొలిరోజే చేసే పోరాటం!

నిలుపుకోలేవుగా ఆ పటిమ
ఎల్లకాలం!
మనిషి ఉన్నతంగా
బ్రతకాలనుకోవడంలో లేదు శాపం!

కేలండర్లో తేదీ మారితే
మన జీవితం మారినట్టేనా?
కొత్త ఏడాదికి వింతచేష్టలు మరిచి
కొత్త భాష్యం చెబుదామా!

మంచిని పంచి
మానవత్వాన్ని పెంచి
కాలే కడుపుకి తోడుగా నిలిస్తే...

చూస్తావుగా...
వారి పెదాలపై చిరునవ్వు!
కళ్ళల్లో పొంగే ఆనందం!

అదేగా నూతన సంవత్సరం!
గుండెను తాకిన ఆనంద తరంగం!

హనుమంతరావు. లింగనబోయిన
గండ్రాయి, జగ్గయ్యపేట,
ఎన్.టి.ఆర్ జిల్లా.
ఫోన్ : 9010710201